


# ఈ టుటోరియల్ లో మీరు ఒక డ్రా స్టింగ్ బ్యాగ్ ని కుట్టటం ఎలాగో నేర్చుకుంటారు.




దీన్ని త్వరగా, సులభంగా కుట్టవచ్చు, ఇందులో వస్తువులను వేసి, తగిలించటం ఎంతో సౌకర్యంగా ఉంటుంది, ఈ బ్యాగ్ ని పుస్తకాల నుండి యాక్సెసరీస్ వరకు దేన్నైనా పెట్టుకోవటానికి ఉపయోగించుకోవచ్చు, పైగా ఇది గొప్ప ప్రయాణ సహచరిగానూ ఉంటుంది.

ఈ బ్యాగ్ ని కుట్టేందుకు మీకు కావాల్సినవి – 17 X 14″ గుడ్డముక్క, పన్నెండు అడుగుల పొడవున్న ఒక తాడు ముక్క, దారాలు, దారాన్ని జొప్పించేందుకు ఒక ప్లాస్టిక్ సూది, ఇంకా ఐన్.

ఇప్పుడు నాలుగు అంచులతో మొదలుపెడదాం – సుమారు ఐదు అంగుళాలను అంచుల వెంట మడుచుకోవాలి, ఈవిధంగా చేసి ఐన్ చెయ్యాలి. రెండు ఫోల్డ్స్ చేసి ఐన్ చేయాలి. ఈ వీడియోలో చూపుతున్న విధంగానే గుడ్డకి నాలుగువైపుల అంచులని ఫోల్డ్ చేసుకొని ఐన్ చేసుకోవాలి.

ఇప్పుడు మీ మెషిన్ లో స్టిచ్ పాటర్న్ సెలక్టర్ని ఏ కి తిప్పుకోవాలి, స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకోవాలి.

మనం ఈ వీడియోలో చూపిస్తున్న విధంగానే మడిచి ఐన్ చేసిన అంచుల వెంట కుట్టాలి. ఒకసారికి ఒక అంచుని కుట్టటంతో మొదలుపెట్టండి. అలా మీరు నాలుగు వైపులా కుట్టటం పూర్తి చేసిన తర్వాత మిగిలిపోయిన దారాన్ని కట్ చేసుకోవాలి.

ఇప్పుడు విత్ సైడ్ కుట్టాలి – వీడియోలో మీరు చూస్తున్నట్టుగానే, మొదటి మడత అర అంగుళం మడిచి, ఐన్ చేసుకోవాలి.





మళ్ళీ ఒక అంగుళం మడిచి ఐన్ చేసుకోవాలి. ఇలాగే మిగిలిన వైపులా చేయాలి.



ఇప్పుడు మడిచిన అంచుల వెంట కుట్టాలి. ఇవే ఫ్లాప్స్, రివర్స్ స్టిచ్ ఉపయోగించి రెండువైపులా కుట్లు lock అయ్యేలా కుట్టాలని మర్చిపోకండి.

అలాగే ఇతర వైపులను కూడా కుట్టాలి. ఎక్స్‌ట్రా దారాన్ని ట్రిమ్ చేసుకోవాలి. మనం మన టాప్ టన్నెలింగ్ ని పూర్తి చేసాం.



ఇప్పుడు మనం ఈ టన్నెల్ గుండా తాడుని పంపి జొప్పించాలి, దాన్ని ఈ ప్లాస్టిక్ సూది సాయంతో చేయాలి.

సూదిలోకి తాడు ఎక్కించుకున్న తర్వాత దాన్ని ముడి వేసుకోవాలి, ఆ తర్వాత సూదిని టన్నెల్ ఒక చివరి నుండి మరొక చివరికి ఈ విధంగా పోనిస్తూ రావాలి. ఆ తర్వాత మీరు ఈ వీడియోలో చూస్తున్న విధంగానే సూదిని tunnel గుండా గుడ్డ మరొక చివరికి పోనివ్వాలి. సూదిని బయటికి తీసి తాడు బయటికి రాకుండా దానికి ముడి వేయాలి. తాడుని మీకు కావాల్సినంత పొడవు ఉంచుకుని కట్ చేసుకోవాలి.



మళ్ళీ సూదిని ఉపయోగించి ఇంకో వరుస తాడుని లోపలికి జొప్పించాలి. ఈసారి ఇంకోవైపు నుండి మొదలుపెట్టాలి. అదే విధంగా తాడుని రెండువైపులా టన్నెలింగ్ గుండా పోనిచ్చుకోవాలి.



పూర్తయ్యాక, కొనని కత్తిరించుకుని ముడి వేసుకోవాలి.

అయితే రెండు తాళ్ల పొడవు సమానంగా ఉండేలా చూసుకోవాలి. దాన్ని సరిగ్గా చేయటానికి ఈ వీడియోలో చూపిన పద్ధతులను అనుసరించండి.

ఇప్పుడు ఒకే వైపు ఉన్న తాడు రెండు కొసలని తీసుకొని మడత అడుగున పెట్టాలి, తాడుని గుడ్డ మధ్య పెడుతున్నప్పుడు ఈ విధంగా పెట్టాలి. తాళ్ళు కదలకుండా ఉండేందుకు వాటి అడుగున పిన్ పెట్టాలి.అలాగే పక్కన కూడా పిన్ పెట్టాలి.





ఇదే విధంగా ఇంకోవైపు రెండు కొనలకి చెయ్యాలి. ఇప్పుడు పిన్ పెట్టిన రెండు అంచులని కలిపి కుట్టాలి. మొదట్లో మీరు రివర్స్ కుట్టు వెయ్యాలి, అలాగే గట్టిగా ఉండటానికి వెనుకవైపు కుట్టు వెయ్యాలి. కుట్టేటప్పుడు తాళ్ళు మధ్యలో ఉండేలా చూసుకోవాలి. అలాగే మీరు కుట్టేసమయంలో ఆ పిన్స్ ని తీసేయటం మర్చిపోకూడదు.

మిగిలిన తాళ్ళని, దారాలని కట్ చేసుకోవాలి.

తరువాత మనం ఓవర్ ఎడ్జింగ్ కోసం కుట్టు వెంబడి జిగ్ జాగ్ చేసుకోవాలి. ఇప్పుడు ప్యాటర్న్ సెలక్టర్ని సి కి, స్టిచ్ లెంగ్త్ ని 1.5 కి సెట్ చేసుకోవాలి. అంచుల వెంట కుట్టాలి.

మిగిలిన దారాన్ని ట్రిమ్ చేసుకోవాలి. ఇప్పుదు బ్యాగ్ సరైన వైపుని బయటికి తిప్పాలి.

మీ డ్రాస్టింగ్ బ్యాగ్ తయారైపోయింది.

డ్రాస్ట్రింగ్ బ్యాగ్స్ ని కుట్టటం చాలా సులభం, ఉపయోగించటానికి, తీసుకువెళ్లటానికి ఎంతో అనువుగా ఉంటుంది. మీరు వీటిని దేనికి ఉపయోగించినా ఇవి స్టైలిష్ గా, ఫన్ గా ఉంటాయి. మీకు బ్యాగ్స్ అంటే ఇష్టమైతే మా ఇతర బ్యాగ్ టుటోరియల్స్ ని కూడా చూడండి.

బావుందికదా!